398) దేసాళం/శుభపంతువరాళి

ప॥ పనిగొననేరిచితే పాపమే పుణ్యమౌను। నినుగొలిచేయట్టిసేవకులకు॥

చ॥ మనసు చంచలమైనా మరి నిన్ను దలచితే। జనులకు నిహపరసాధనమౌను।
తనువు హేయమైనా తగ నిను గొలిచితే। పనిపడి యంతలోనే పవిత్రమౌను॥

చ॥ కర్మము బంధకమైనా కమ్మి నీసొమ్ముచేసితే। నర్మిలి మోక్షమియ్య నాధారమౌను।
మర్మము కోరికయైనా మహి నీభక్తికెక్కితే। ధర్మములకు బరమధర్మము దా నౌను॥

చ॥ జగమెల్లా మాయమైనా సరి నీకే శరణంటే। పగటున నదే తపఃఫలమౌను।
అగపడి శ్రీవేంకటాధిప నన్నేలితివి। మిగులా నిహమైనా మించి పరమౌను॥